1/124- ది.18-03-2021 వ తేదీన ఉదయం గం.11-00 లకు జరిగిన ప్రత్యేక సమావేశములో ది.10-03-2021 వ తేదీన జరిగిన ఎన్నికల యందు గెలుపొందిన 64 మంది వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకారం

మరియు

విజయవాడ నగరపాలక సంస్థకు జరిగిన సాధారణ ఎన్నికలలో మేయరు స్థానమును "మహిళ" జనరల్ గా కేటాయించుచూ ప్రభుతం వారు G.O.No.122 Municipal Adminstration & Urban Development (G) Dept., dt.06-03-2020 లో ఉత్తర్వులు జారీ చేసి యున్నందున సమావేశము దృష్టికి తెచ్చి రాష్ట్ర ఎన్నికల సంఘం వారి నోటిఫికేషన్ నెం.1306/SEC-F1/2021-3, తేది.12-03-2021 మరియు CDMA వారి ప్రొసీడింగ్స్ నెం.4383048/2021/Elections/3, తేది.12-03-2021 ప్రకారం జరిగిన ప్రత్యేక సమావేశములో ఎన్నికైన 64 మంది వార్డు సభ్యులచే మేయరు మరియు డిప్యూటీ మేయరు లను ఎన్నుకొనుట గురించి.

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

# తీర్మానము

| | |
|---|---|
| 1/124 | ది.18-03-2021 గురువారం ఉదయం గం.11-00 లకు నిర్వహించిన ప్రత్యేక సమావేశము నందు కోరం పూర్తి అయినందున 63 మంది వార్డు మెంబర్లతో ప్రమాణ స్వీకారం చేయించటమైనది.<br>మధ్యాహ్నం గం.12-00 లకు మేయరు ఎన్నిక నిర్వహించడమైనది. మేయరు ఎన్నికకు 46వ డివిజన్ కార్పోరేటరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారిని 53వ డివిజన్ కార్పోరేటరు అయిన శ్రీ మహాదేవ అప్పాజీరావు గారు ప్రతిపాదించినారు. మరియు శ్రీ శీరంశెట్టి పూర్ణచంద్ర రావు, 55వ డివిజన్ కార్పోరేటరు గారు బలపరచినారు. మిగిలిన సభ్యుల నుండి మరి వేరే ప్రతిపాదన లేనందున శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి, 46వ డివిజన్ కార్పోరేటరు గారు మేయరుగా ఏకగ్రీవముగా ఎన్నికైనట్లు డిక్లేర్ చేయడమైనది.<br>డిప్యూటీ మేయరు ఎన్నిక నిమిత్తము 15వ డివిజన్ కార్పోరేటరు గారైన శ్రీమతి బెల్లం దుర్గ గారిని శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ డివిజన్ కార్పోరేటరు గారు ప్రతిపాదించగా శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ డివిజన్ కార్పోరేటరు గారు బలపరచినారు. మిగిలిన సభ్యుల నుండి వేరే ప్రతిపాదన లేనందున శ్రీమతి బెల్లం దుర్గ, 15వ డివిజన్ కార్పోరేటరు గారిని ఉప మేయరుగా ఏకగ్రీవముగా ఎన్నికైనట్లు డిక్లేర్ చేయడమైనది. |

సం./- ఎ.ఎమ్ డి. ఇంతియాజ్,
**ప్రత్యేక అధికారి,**
**నగరపాలక సంస్థ, విజయవాడ**
**మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.**

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.